


## అత్తింటి వేధింపులతో యువతి ఆత్మహత్య

**చిలకలూరిపేట, ఆగస్టు19(ఆంధ్రప్రభ):** నాదెండ్ల మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన పుల్లగూర రాజేశ్వరి (19) అనుమానాస్పద వేధింపుల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై చిలకలూరిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం రాజేశ్వరికి 2025 డిసెంబర్ 11న గోపాళంవారిపాలెం గ్రామానికి చెందిన శీలం రాకేష్‌తో వివాహం జరిగింది. వివాహం జరిగినప్పటి నుంచి భర్త రాకేష్, అత్త, మామలు తన కుమార్తెను అనుమానిస్తూ వేధిస్తున్నారని మృతురాలి తల్లి పుల్లగూర కృష్ణకుమారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆగస్టు 17 రాత్రి రాజేశ్వరిని ఆమె భర్త తీవ్రంగా కొట్టగా, అత్తమామలు అతనికి వత్తాసు పలికినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వేధింపులు తట్టుకోలేక రాజేశ్వరి ఆగస్టు 18 మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో అత్త ఇంట్లో చీరతో ఉరివేసుకుని మృతి చెందినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి తదుపరి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## వాటర్ ట్యాంకర్ ఢీకొని బాలిక మృతి


**ఘటనాస్థలంలో మృతి చెందిన చిన్నారి చేవూరు లక్ష్మీ ప్రసన్న**

కర్లపాలెం, ఆగస్టు19(ఆంధ్రప్రభ) : కర్లపాలెం మండల పరిధిలోని బుద్దాం గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది, చేవూరు లక్ష్మీప్రసన్న (8) బుద్ధం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతుంది. రోజు లాగానే పాఠశాల ముగించుకుని ఇంటికి వస్తున్న తరుణంలో కర్లపాలెం నుంచి వేగంగా వస్తున్న వాటర్ ట్యాంకర్ ఢీకొనడంతో ఈ ప్రమాదంలో లక్ష్మీప్రసన్నకు తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలంలోని మృతి చెందింది. సమాచారం అందుకున్న కర్లపాలెం ఎస్సై ఎస్. రవీంద్ర ఘటనా స్తలానికి చేరుకుని మృదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రమాదాలకు గల కారణాలపై వాటర్ ట్యాంకర్ ను స్వాధీన పరుచుకుని కేసు దర్యాప్తు చేపట్టారు. బాలిక తల్లిదండ్రులు రాఘవయ్య లక్ష్మి రోజు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ విషాద ఘటనలో బాలిక మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొనగా, బుద్ధం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.


### సత్తెనపల్లి పురపాలక సంఘ కార్యాలయము

ఇఓఐ నోటీసు నెం.03/2026-27 తేది: 19-08-2026

**ఆసక్తి వ్యక్తీకరణ నోటీసు (ఇఓఐ)**

సత్తెనపల్లి మున్సిపాలిటీకి యుఐడిఎఫ్ లేదా ఇతర అర్హత కలిగిన నిధుల పథకాల క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఎంఎస్. నెం.68, తేది:19.05.2023 ద్వారా నీటి సరఫరాకు మంజూరు కాబడిన అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను తాజా జనాభా గణాంకాలు, ప్రస్తుత షెడ్యూల్ ఆఫ్ రేట్స్ (ఎస్ఓఆర్) సాంకేతిక ప్రమాణాలు, ప్రస్తుత వ్యయ అంచనాలు మరియు ఇతర అవసరమైన వివరాలతో, ప్రతిపాదనలు తయారుచేసి ఇచ్చుటకు ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ) తెలుపవలసినదిగా నిష్ణాతులైన కన్సల్టెన్సీ ఏజెన్సీ వారిని కోరడమైనది. సదరు ప్రతిపాదనలు 28.08.2026 తారీఖున సాయంత్రము గం.4.00 లోపు పురపాలకసంఘ కార్యాలయము నందు సీల్డ్ కొటేషన్ల ద్వారా అందజేయవలెను. ఇంకనూ ఏవైనా సాంకేతిక అంశముల కొరకు పురపాలకసంఘ కార్యాలయములోని ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- కమిషనర్, సత్తెనపల్లి పురపాలక సంఘము



### శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-08-2026న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942523804 | కొత్తమాసు శ్రీమన్నారాయణ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# పెళ్లింట తీరని విషాదం..

### రోడ్డు ప్రమాదంలో కాబోయే పెళ్లికొడుకు దుర్మరణం.. ..మరో వారం రోజుల్లో వివాహం..

### పెళ్లి బట్టల కొనుగోలుకు వెళ్తుండగా కాటేసిన మృత్యువు .. వేములూరిపాడు వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బైక్

**ఫిరంగిపురం,ఆగస్టు19(ఆంధ్రప్రభ):** మరో వారం రోజుల్లో బాజాభజంత్రీలు మోగాల్సిన ఆ ఇంట తీవ్ర విషాదం అలుముకుంది. నూరేళ్ల వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాల్సిన ఓ నవ యువకుడిని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. పెళ్లి బట్టలు కొనుగోలు చేసేందుకు వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన ఘోర ప్రమాదంలో కాబోయే పెళ్లికొడుకు దుర్మరణం చెందిన హృదయవిదారక ఘటన ఫిరంగిపురం మండలంలో బుధవారం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా మాచవరం మండలం చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన భూక్యా శ్రీరాంనాయక్ కుమారుడు భూక్యా నాగ దుర్గ నాయక్ (22) నరసరావుపేటలోని ఎన్.ఈ.సి కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. దుర్గ నాయక్ కు పిడుగురాళ్లకు చెందిన యువతితో ఇటీవలే నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ నెల 26వ తేదీన పల్నాడు జిల్లా కొండమోడులో బంధుమిత్రుల సమక్షంలో వివాహం జరగాల్సి ఉంది.

**షాపింగ్ కు వెళ్తూ కానరాని లోకాలకు...**

పెళ్లి బట్టల కొనుగోలు కోసం కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి గుంటూరు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కుటుంబ సభ్యులు పిడుగురాళ్ల నుంచి సత్తెనపల్లి మీదుగా గుంటూరుకు బయలుదేరారు. నాగ దుర్గయ్య నాయక్ నరసరావుపేట నుంచి ద్విచక్ర వాహనంపై గుంటూరు బయలుదేరాడు. ఫిరంగిపురం మండలం వేములూరిపాడు గ్రామ సమీపంలోని ఈద్గా వద్దకు చేరుకోగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు దిగువన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగ దుర్గ నాయక్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.


**ఘటనాస్థలంలో మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు (ఇన్‌సెట్‌లో మృతుడు నాగదుర్గయ్య (ఫైల్)**

**కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు**

స్థానికులు వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం అందించగా, సిబ్బంది పరిశీలించి యువకుడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్న కన్నబిడ్డను చూసి గుండెలవిసేలా రోదించారు. కొడుకుపై ఉన్న పేగుబంధం చనిపోయాడన్న నిజాన్ని అంగీకరించలేకపోయింది. బిడ్డ ఇంకా బతికే ఉంటాడన్న ఆశతో ప్రైవేట్ వాహనంలో గుంటూరు సర్వజనాస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు కూడా యువకుడు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడికి ఒక సోదరి ఉంది. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు పెళ్లిపీటలు ఎక్కకముందే కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న ఫిరంగిపురం పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


**కౌలు రైతు బొజ్జ జానయ్య మృతదేహం**

## విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి

**దాచేపల్లి,ఆగస్టు19(ఆంధ్రప్రభ):** దాచేపల్లి మండలంలోని పొందుగుల గ్రామానికి చెందిన బొజ్జ జానయ్య (40) తండ్రి జమాల్ వ్యవసాయ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు.బుధవారం మిర్చి పంటకు నీళ్లు పెడదామని పొలానికి వెళ్లి మోటార్ వేసి నీళ్లు పెడుతుండగా అనుకోకుండా కరెంటు షాక్ తగిలి సుమారు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు అక్కడికక్కడే మరణించడం జరిగింది. పక్కన పొలంలో ఉన్న రైతులు బొజ్జ జానయ్య చనిపోవడం చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య శైలజ, ఇద్దరు పిల్లలు ఉన్నారు పెద్దవాడు జస్వంత్ బీటెక్ , చిన్నవాడు వెంకట భరత్ ఇంటర్ చదువుతున్నారు.ఈ సంఘటనపై సమాచారం తెలుసుకున్న సీఐ ఖాజావలి కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల తరలించినట్లు సమాచారం,


### యూకో బ్యాంక్

గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచి(0223), 9/1, అరండల్‌పేట, గుంటూరు-522002. ఫోన్ : 9230500223. E-mail: guntur@ucobank.co.in

**స్థిరాస్తుల విక్రయం కోసం అమ్మకం యొక్క ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.**

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సహ-ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తాకట్టు/ఛార్జ్ చేయబడిన, క్రింద వివరించిన స్థిరాస్తిని **యూకో బ్యాంక్,** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకున్నారు. సదరు ఆస్తిని **ది.11-09-2026న** క్రింద పేర్కొన్న ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)ల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూకో బ్యాంక్** వారికి చెల్లించవలసిన బకాయి రాబట్టుకొనుటకు గాను **"ఉన్నది ఉన్నట్లుగా", "ఏ స్థితిలోఉన్నదో అలానే" మరియు "ఏది ఉంటే అది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తుకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

**1) ఋణగ్రహీత పేరు : 1) మెస్సర్స్ మోక్ష అమృత ఎంటర్‌ప్రైజెస్,** డి.నెం.16-17/2, బిబి నగర్, 4వ లైను, కమ్మశేషయ్య గ్రౌండ్స్ ప్రక్కన, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003, **2) శ్రీ కుంపట్ల వెంకటరామారావు, తండ్రి : కె.వి.యస్.యస్.మూర్తి,** ఫ్లాట్ నెం.5306, టవర్-5, వాసవి బృందావనం, మోతీనగర్ రోడ్డు, మీటర్ ఫ్యాక్టరీ, సనత్‌నగర్, హైదరాబాద్-500018, **3) శ్రీమతి గుందాల అనంతలక్ష్మి, భర్త : జి. శ్రీనివాసరావు,** ఫ్లాట్ నెం.205, యల్.వి.హైట్స్ యాగంటి, మెయిన్ రోడ్డు, మారుతీ నగర్, గుంటూరు-522006, **4) శ్రీ లింగా కోటేశ్వరరావు, తండ్రి : వెంకయ్య,** ఫ్లాట్ నెం.212, బి బ్లాక్, విఘ్నేశ్వర రెసిడెన్సీ, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర, జానపాడు గ్రామము, పిడుగురాళ్ళ మండలం, గుంటూరు-522413.

**బకాయి మొత్తం : ది.31-03-2021 నాటికి రూ.5,49,52,549.94 పై॥ (అక్షరాలా ఐదు కోట్ల నలభైతొమ్మిది లక్షల యాభైరెండు వేల ఐదు వందల నలభైతొమ్మిది రూపాయలు మరియు పైసలు తొంభైనాలుగు మాత్రమే) (ది.31-12-2020 వరకు వడ్డీ లెక్కించబడినది)** తదుపరి జమకాడు వడ్డీ మరియు భవిష్యవడ్డీ, ఇతర ఖర్చులు, ఛార్జీలు మొ॥.

**ఆస్తి వివరములు:** గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, ఏటుకూరు గ్రామపంచాయతీ మరియు గ్రామములోని పరిధిలో డి.నెం.152/బి నందు మొత్తం ఎ॥4-37 సెంట్ల విస్తీర్ణములో ఎ॥1-50 సెంట్ల విస్తీర్ణములో గుంటూరు ఆర్‌డిఓ జారీచేసిన ల్యాండ్ కన్వర్షన్ సర్టిఫికెట్ ది.05-09-2013 నాటి ఆర్‌సి.నెం.1385/2012/ఇ ప్రకారం ఎ॥1-11 సెంట్ల విస్తీర్ణము లేదా 5372-4 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు హద్దు; **దక్షిణం :** లక్కాకుల థామస్ నాయుడుకు చెందిన భూమి హద్దు; **పడమర :** కోన శివశేషగిరిరావుకు చెందిన భూమి హద్దు; **ఉత్తరం :** కోన శివరఘురామయ్యకు చెందిన మిగిలిన భూమి.

**రిజర్వు ధర : రూ.1,67,27,000/- (అక్షరాల ఒక్క కోటి అరవైఏడు లక్షల ఇరవైఏడు వేల రూపాయలు మాత్రమే), బయానా : రూ.16,72,700/- (అక్షరాల పదహారు లక్షల డెబ్బైరెండు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) బిడ్ గుణకాలు : రూ.20,000/-**

**ఇ-వేలం మరియు సమయం: 11-09-2026 (శుక్రవారం) ఉ॥11.00 గం.ల నుండి సా॥5.00 గం.ల మధ్య, ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో.**

**2) ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ శ్రీ సాయి కాటన్ ట్రేడర్స్, యజమాని మరియు తనఖాదారు : శ్రీ కోట నరసింహారావు,** డి.నెం.11-635-3-2, అన్నపూర్ణ నగర్, 2వ లైను, గోరంట్ల, గుంటూరు-522034, **మరొక చిరునామా:** డి.నెం.20/18/18, జివి కాటన్ మిల్స్, ఏటుకూరు రోడ్, గుంటూరు-522003, **హామీదారులు : 1) శ్రీమతి ఉగ్గిరాల బసవ పున్నమ్మ, భర్త : సీతారామయ్య,** డి.నెం.2-86, బృందావన్ ఎన్‌క్లేవ్, డి.యస్. నగర్ దగ్గర, రామాలయం ఏటుకూరు రోడ్, గుంటూరు-522003, **2) శ్రీ గొరికపూడి అంకమ్మరావు, తండ్రి : నరసింహారావు,** డి.నెం.7-2/ఎ, ఏటుకూరు, గుంటూరు-522017, **3) శ్రీ ముత్తవరపు సుబ్బారావు, తండ్రి : రామారావు,** డి.నెం.5-78, పొతూరు, యడ్లపాడు మండలం, గుంటూరు-522005, **మరొక చిరునామా: తండ్రి : రామారావు,** డి.నెం.109/ఎ, యడ్లపాడు గ్రామము, యడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522005.

**బకాయి మొత్తం : క్యాష్ క్రెడిట్ అకౌంట్ ప్రకారం రూ.5,00,40,717.78 పై॥ (అక్షరాల ఐదు కోట్ల నలభై వేల ఏడు వందల పదిహేడు రూపాయలు మరియు పైసలు డెబ్బైఎనిమిది మాత్రము) మరియు యఫ్ఐటియల్ అకౌంట్ ప్రకారం రూ.29,61,296.07 పై॥ (అక్షరాల ఇరవైతొమ్మిది లక్షల అరవై ఒక్క వేల రెండు వందల తొంభైఆరు రూపాయలు మరియు పైసలు ఏడు మాత్రము)** తదుపరి జమకాడు వడ్డీ మరియు భవిష్యవడ్డీ, ఇతర ఖర్చులు, ఛార్జీలు మొ॥.

**స్థిరాస్తుల వివరణ : గుంటూరు యస్ఆర్ఓ లో ది.18-06-2014 న రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం.2081/2014 ప్రకారం శ్రీ ముత్తవరపు సుబ్బారావు, తండ్రి : రామారావుకు చెందిన ఆస్తి.** గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, ఏటుకూరు గ్రామము, డి.నెం.162/బి లోని ఎ.1.42 సెంట్లు, అటు తరువాత ఆర్‌డిఓ గారిచే ది.04-04-2016న జారీ చేయబడిన ఆర్.సి నెం.3507/2015-ఎ ప్రకారం మార్చబడిన ఏటుకూరు గ్రామ డి.నెం.162/బి నందలి ఎ.1.42 సెంట్లు లేదా 6872.80 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** వాగు, **దక్షిణం :** సర్కారు డొంక; **పడమర :** తన్నీరు ప్రజల యొక్క భూమి; **ఉత్తరం :** యడ్లపల్లి ప్రజల యొక్క భూమి. ఈ హద్దుల మధ్య **6872.80 చ॥గ॥లు లేదా 5746.34 చ॥మీ॥ల** విస్తీర్ణం గల స్థలం మాత్రమే.

**రిజర్వు ధర : రూ.1,61,44,000/- (అక్షరాల ఒక్క కోటి అరవైఒక్క లక్షల నలభైనాలుగు వేల రూపాయలు మాత్రమే), బయానా : రూ.16,14,400/- (అక్షరాల పదహారు లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) బిడ్ గుణకాలు : రూ.20,000/-**

**ఇ-వేలం మరియు సమయం: 11-09-2026 (శుక్రవారం) ఉ॥11.00 గం.ల నుండి సా॥5.00 గం.ల మధ్య, ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో.**

విక్రయ నియమనిబంధనల కొరకు దయచేసి బ్యాంక్ వెబ్‌సైట్స్/ వెబ్ పోర్టల్ **https://baanknet.com** లను దర్శించగలరు. మరియు ఆసక్తి గల బిడ్డర్లు గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచి, 9/1, అరండల్‌పేట, గుంటూరు-522002 ఆఫీస్ పనివేళలలో ముందస్తు అనుమతితో సంప్రదించగలరు. ఫోన్ నెంబరు : **9230500223,** ఇ-మెయిల్ :**guntur@ucobank.co.in** సంప్రదించగలరు.

**తేది : 18-08-2026, స్థలం : గుంటూరు.** సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచి, గుంటూరు.